


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 127 | బుధవారం 7 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 127 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 WEDNESDAY January 2026 PAGES : 8 Rs :2-00


## ఆ కిక్ కోసమే మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం చంద్రబాబు

- రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించిందని వివరణ
- 2026లోనూ ఇదే ఉత్సాహంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం



అమరావతి: "సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది. ఆ కిక్ కోసమే మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు వేగంగా సుపరిపాలన ఫలాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు, ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. 2025లో సాధించిన విజయాల స్ఫూర్తితో 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరి సమష్టి కృషితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని తిరిగి నిలబెట్టగలిగామని చంద్రబాబు అన్నారు. "2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పనిచేశారు. మన టీమ్‌వర్క్ ఫలితంగానే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివచ్చాయి. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి" అని ఆయన వివరించారు. ఈ క్రమంలో ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.విద్యుత్ రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. "విద్యుత్ ఛార్జీలను 13 పైసలు తగ్గించాం. ప్రజలపై రూ.4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని మోపకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.3.70కి తగ్గించడమే లక్ష్యం. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే రాష్ట్రానికి డేటా సెంటర్లు వస్తున్నాయి" అని చంద్రబాబు పేర్కొన్నారు.దావోస్ పర్యటన ద్వారా ఏపీ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేయగలిగామని, విదేశీ కంపెనీలను ఆకర్షించడంలో విజయం సాధించామని తెలిపారు. గూగుల్ సెంటర్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేశారంటూ అభినందించారు. కాగా, ఈ 14వ ఎస్ఐపీబీ సమావేశంలో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో పలు కీలక పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. గత 13 సమావేశాల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన విషయాన్ని అధికారులు గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, టీజీ భరత్... సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన... సినీ నటుడు విజయ్‌కు సీబీఐ నోటీసులు



న్యూఢిల్లీ : కరూర్ తొక్కిసలాట కేసులో టీవీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 12న ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఈ ఘటనపై సీబీఐ విచారణ కొనసాగుతోంది.గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో విజయ్ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, 60 మంది గాయపడిన విషయం తెలిసిందే.సుమారు 10 వేల మంది సామర్థ్యం కలిగిన సభాస్థలి వద్దకు దాదాపు 30,000 మంది రావడంతో తొక్కిసలాట జరిగింది. అంతేకాకుండా, విజయ్ బహిరంగ సభ వేదిక వద్ద భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించారని, సభకు హాజరైన వారికి సరైన ఆహారం, నీటి వసతులు కల్పించలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీబీఐ ఆయనకు నోటీసులు జారీ చేసింది.

## రేవంత్ రెడ్డిని భార్య గీతమ్మ కట్టేయాలి: కేటీఆర్

* రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని ఎద్దేవా
* సీనియర్లను తొక్కేసి సీఎం అయ్యాడని విమర్శ
* బీఆర్ఎస్ కు కడియం శ్రీహరి ద్రోహం చేశారన్న కేటీఆర్




వరంగల్ : జిల్లా జనగామలో సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్... అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి దిగజారారని, ఆయన పరిస్థితి పిచ్చి పట్టినట్లు ఉందని సెటైర్లు వేశారు. రేవంత్ భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలి, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని అన్నారు.సీఎం రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు గోదావరిపై ఉందో, కృష్ణా నదిపై ఉందో... బాక్రానంగల్ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిగ్గులేని మాటలు, రోత చేతలు తప్ప రాష్ట్రానికి ఏమీ చేయలేదని దుయ్యబట్టారు.కేసీఆర్‌ను "ఉరి తీయాలి" అని అన్న రేవంత్ మాటలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీస్తావా?" అని ప్రశ్నించారు. 70 లక్షల రైతులను మోసం చేసిన రాహుల్ గాంధీని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని "లీడర్" కాదు, కేవలం "రీడర్" అని ఎద్దేవా చేశారు. ఇక్కడి నాయకులు ఏమి రాస్తే అది చదవడమే ఆయన పని అని విమర్శించారు.తాను చదువుకున్న వ్యక్తినని, రేవంత్ చెత్త తిరుగుడు తిరిగినవాడని ఎద్దేవా చేశారు. రేవంత్ మనవడు కూడా ఆయన్ను దేకడని శాపనార్థాలు పెట్టారు. కేసీఆర్ కాలి గోటికి కూడా రేవంత్ సరిపోడని, గతంలో కిరణ్ కుమార్ రెడ్డి లాంటివాళ్లు ఇలాంటి మాటలు మాట్లాడి కాలగర్భంలో కలిసిపోయారని, రేవంత్ పరిస్థితి కూడా అంతేనని హెచ్చరించారు.అసెంబ్లీ ఇప్పుడు గౌరవ సభలా లేదు, కౌరవ సభలా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే ముఖ్యమంత్రికి భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఘాటుగా మాట్లాడారు.కడియం శ్రీహరికి బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి కీలక పాత్ర లేకపోయినా, ఆయనను డిప్యూటీ సీఎం చేశామని చెప్పారు. అయినా ఆయన పార్టీకి ద్రోహం చేసి, కూతురు కోసం రేవంత్ వైపు వెళ్లారని మండిపడ్డారు.


## తెలంగాణలో మరో సారి జిల్లాల పునర్వ్యవస్థీకరణ





హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. గ్రేటర్ హైదరాబాద్ లో కీలక మార్పులు చేసిన ప్రభుత్వం జిల్లాల పైన ఫోకస్ చేసింది. కేసీఆర్ హయాంలో జిల్లాల సంఖ్య పెంచతూ నిర్ణయం చేసారు. ప్రస్తుతం ఉన్న 33 జిల్లాల తెలంగాణపై ప్రభుత్వం సమీక్షిస్తోంది. జిల్లాల ఏర్పాటు పైన వచ్చిన ఫిర్యాదులు... పాలా సౌలభ్యం పరిశీలించి జిల్లాల పై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల తరువాత ఈ మేరకు కసరత్తు చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో జిల్లాల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. జిల్లాల నుంచి వస్తున్న డిమాండ్ల మేరకు ప్రస్తుత జిల్లాల పునర్విభజన తీరు...స్థానిక పరిస్థితులు.. పాలనా సౌలభ్యం వంటి అంశాల ను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం కొత్త జిల్లాల పైన కసరత్తు చేయాలని భావిస్తోంది. కొత్తగా 5జిల్లాలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలు గా కేసీఆర్ మార్చే క్రమంలో కొన్ని అభ్యంతరాలు... అదే సమయంలో భారీ స్థాయిలో వినతులు వచ్చాయి. అందులో కొంత వరకే పరిష్కారం అయ్యాయి. అయితే, జిల్లాల పుర్విభజన మరోసారి చేయటం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. అదిలాబాద్ తో సహా తమ ప్రాంతాలను అశాస్త్రీ యంగా విభజించారని మహబూబ్ నగర్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## టిక్కెట్ల కోసం నా వద్దకు ఎవరూ రావొద్దు: జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్:రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావొద్దని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవొద్దని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఎమ్మెల్యే కానున్న నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని సూచించారు. జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. ఆమె గెలుపు కోసం చేసే వాగ్ధానాలన్నీ తానే నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. తన జీవితంలో తాను పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకుని తాను ఎప్పుడూ రాజకీయం చేయలేదని అన్నారు.అధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని అన్నారు. ఈ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం గాంధీ భవన్‌కు వెళ్లి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఇచ్చే హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వాటిని నెరవేర్చే బాధ్యత తనదేనని అన్నారు. ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను ఓడించాలని చూస్తే వారిపై వేటు ఖాయమని హెచ్చరించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఈవీలనే ఉపయోగించాలి: కాటిపల్లి వెంకటరమణారెడ్డి



- కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలన్న కాటిపల్లి
- ఈవీల వినియోగం పెంచేందుకు కేంద్రం సబ్సిడీ ఇస్తోందని వెల్లడి
- రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలని సూచన

హైదరాబాద్: ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కీలక సూచనలు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలను (ఈవీ) వినియోగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని, అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏమైనా ప్రోత్సాహకాలు అందిస్తోందా అని ఆయన ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్ల కొరత కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈవీల వినియోగం తక్కువగా ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ప్రస్తుతం కేవలం 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే నడుస్తున్నాయని తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయింపు వంటి ప్రోత్సహకాలను ప్రభుత్వం అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఈవీలను ఉపయోగించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని బీజేపీకి చెందిన మరో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చాలంటే ఈవీల వినియోగం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించడానికి పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# రామేశ్వరంలోని రామనాథస్వామిని దర్శించుకున్న ఎంపీ తెన్నేటి

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06:**
కేంద్ర హోం వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి కమిటీ సమావేశం కోసం వెళ్ళిన లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మంగళవారం తమిళనాడులోని పవిత్ర పుణ్యక్షేత్రం రామేశ్వరాన్ని సందర్శించారు. పార్లమెంటరీ కమిటీ సభ్యులతో కలిసి ఆయన రామనాథస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కి సాదర స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భారత సరిహద్దు ప్రాంతమైన అరిచల్ మునై పాయింట్‌ను ఎంపీ సందర్శించారు. బంగాళాఖాతం,



హిందూ మహాసముద్రం కలిసే ఈ సంగమ ప్రాంతంలో భద్రతా పరమైన అంశాలను, తీరప్రాంత మౌలిక సదుపాయాలను కమిటీ సభ్యులు గమనించారు.

# కేసుల చేదనలో స్మార్ట్ పోలీసింగ్ ను వేగవంతం చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06 కేసుల దర్యాప్తులో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, వేగవంతమైన సేవలను ప్రజలకు అందించడంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం (స్మార్ట్ పోలీసింగ్) కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఐటీ కోర్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో స్మార్ట్ పోలీసింగ్ అప్లికేషన్ల వినియోగం, కేసుల దర్యాప్తులో పురోగతి, వాటిని ఆన్‌లైన్ పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని ఎస్పీ స్వయంగా పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

**ముఖ్యమైన సాంకేతిక అప్లికేషన్ల వినియోగంపై ఎస్పీ మార్గదర్శకాలు:**

**నాట్ గ్రిడ్:**
కేసులను అత్యంత వేగంగా ఛేదించేందుకు నాట్ గ్రిడ్ సాంకేతికత ఎంతో కీలకం. డేటా విశ్లేషణ ద్వారా నేరగాళ్ల ఆచూకీని త్వరగా గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ ఈ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

**సిసిటిఎన్ఎస్:**
ఎఫ్.ఐ.ఆర్ నమోదు మొదలుకొని, నిందితుల అరెస్టు, ఛార్జ్ షీట్ దాఖలు, న్యాయస్థానాలలో సదరు కేసుల పై జరిగే విచారణ వరకు ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో నమోదు చేయాలి. పోలీస్ స్టేషన్లలోని సెవెన్ ఇంటిగ్రేటెడ్ ఫామ్స్ సమాచారాన్ని ఎటువంటి జాప్యం లేకుండా నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.

**క్రైమ్ మాక్ :**
ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా అంతర్ జిల్లా, అంతరాష్ట్ర పోలీసులతో సమాచారాన్ని పంచుకోవచ్చు. దీనివల్ల మిస్సింగ్ కేసులు మరియు అంతరాష్ట్ర దొంగతనాల కేసులను వేగవంతంగా ఛేదించే అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఈ-సాక్ష్య :**
న్యాయస్థానాల్లో నిందితులకు శిక్ష పడాలంటే పక్కా ఆధారాలు అవసరం. ఈ-సాక్ష్య అప్లికేషన్ ద్వారా నేర స్థలంలో వీడియోలు, ఫోటోలు, సాక్షుల వాంగ్మూలాలను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా కేసును బలోపేతం చేయవచ్చునన్నారు.

**డైల్ 112 :**
అత్యవసర సమయాల్లో బాధితుల లొకేషన్‌ను జిపిఎస్ ద్వారా వేగంగా గుర్తించి, త్వరితగతిన ఆ ప్రదేశానికి చేరుకొని వారికి తక్షణ సహాయం అందించడానికి కొత్తగా అందించిన ట్యాబ్స్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. అత్యవసర కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

డ్రోన్ సాంకేతికత : క్షేత్రస్థాయిలో పోలీసులు వెళ్లలేని మారుమూల ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో డ్రోన్ ల ద్వారా నిఘా ఉంచాలి. బహిరంగంగా మద్యం సేవించే వారు, పేకాట శిబిరాలు మరియు ఇతర చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ప్రదేశాల్లో డ్రోన్ ల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అసాధ్యం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో జిల్లా పోలీసులు ముందంజలో ఉండాలని, తద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, సోషల్ మీడియా సీఐ వి.సూర్యనారాయణ, డిసిఆర్బి సీఐ కె.భుజంగరావు, ఇతర పోలీస్ అధికారులు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సానుకూల అవగాహన లో జిల్లా రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్ 3 లో ఉండాలి

## పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యల అర్జీలు రీ ఓపెన్ శాతం తగ్గించాలి
## రెవెన్యూ రికార్డ్స్ అన్నియు ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలి
## రీ సర్వే పక్కాగా జరగాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం(బాపట్ల), జనవరి 06 :
రెవిన్యూ, హెల్త్, అగ్రికల్చర్, శానిటేషన్ నిర్వహణలో ప్రజా సానుకూలతలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా టాప్ 3 లో ఉండేలా సంబంధిత శాఖ అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ, మెడికల్, వ్యవసాయ, శానిటేషన్ అధికారులతో ప్రజా సానుకూలత, రెవిన్యూ రికార్డ్స్ వంటి అంశాలపై ఆర్డీఓ లు,తహశీల్దార్లు, డియంహెచ్ఓ, మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ, హెల్త్, అగ్రికల్చర్, శానిటేషన్ నిర్వహణలో ప్రజా సానుకూలతలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా టాప్ 3 లో ఉండేలా సంబంధిత శాఖ అధికారులు పనిచేయాలన్నారు. వివిధ రకాల భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు వచ్చినప్పుడు వారు చెప్పే సమస్యలను సానుకూలంగా వినాలని అప్పుడే వారు సంతృప్తిగా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్లు జాగ్రత్తగా నిర్వహించాలని ఎవరి నుండి కూడా ఎలాంటి పైకం తీసుకోకుండా శానిటేషన్ సిబ్బంది పని చేయాలని, డాక్టర్లు వద్దకు వచ్చే పేషెంట్లను మర్యాదపూర్వకంగా వారికున్నటువంటి జబ్బులను వారు చెప్పేటప్పుడు సానుకూలంగా స్పందించి నాణ్యమైన మందులు అందజేసి పంపించాలన్నారు. అప్పుడే ప్రజలలో ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలకు మంచి అభిప్రాయం కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యల అర్జీలు రీ ఓపెన్ శాతం తగ్గించాలని, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ సంబంధించి మండల వారీగా రిపోర్టును జిల్లా కలెక్టర్ కి



అందజేయాలని డిఆర్ఓ సూచించారు. రెవెన్యూ క్లినిక్ బాగా చేస్తున్నారని, ఈ - సేవ ద్వారా, రెవెన్యూ రికార్డ్స్ అన్నియు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, జిల్లా రీ సర్వే పక్కాగా జరగాలి అప్పుడే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రెవిన్యూ సర్వే రిజిస్ట్రేషన్ అధికారులతో ప్రతి శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వి సి హాల్ నుండి డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, డి సి హెచ్ ఎస్.పద్మావతి,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో బాపట్ల కు సరికొత్త శోభ: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06
బాపట్ల పట్టణాన్ని ఒక చారిత్రక సుందర నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, ప్రధాన కూడళ్లలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. మంగళవారం ఆయన బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ సి.ఐ రాంబాబు, మున్సిపల్, రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పర్యటించి, విగ్రహాల ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమ్మెల్యే పట్టణంలోని అతి ముఖ్యమైన గడియార స్తంభం సెంటర్, పాత బస్టాండ్, చిలు రోడ్డు కూడళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పట్టణ సుందరీకరణ పనులకు ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విగ్రహాల ఏర్పాటు వల్ల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, రహదారి వెడల్పును దృష్టిలో ఉంచుకుని జంక్షన్లను రీ-డిజైన్ చేయాలని ఆదేశించారు. విగ్రహాల చుట్టూ గ్రీనరీ (మొక్కలు), అత్యాధునిక విద్యుత్ దీపాలు పట్టణవాసులు కూర్చునేలా చిన్నపాటి ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించాలని సూచించారు. కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ఫుట్‌పాత్‌ల నిర్మాణం ద్వారా మెయిన్ రోడ్డుకు సరికొత్త రూపు తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. మన చరిత్రను, సంస్కృతిని కాపాడిన మహనీయుల విగ్రహాలను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం ద్వారా నేటి యువతకు వారి ఆశయాలను గుర్తు చేసినట్లవుతుంది అన్నారు. గడియార స్తంభం, పాత బస్టాండ్, చిలురోడ్ జంక్షన్ల క్షేత్రస్థాయి పరిశీలన

**ట్రాఫిక్ సమస్యలు లేకుండా జంక్షన్ల అభివృద్ధికి ప్రణాళికలు**
చారిత్రక నగరంగా బాపట్లను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. బాపట్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకు, మహిళలకు ఆహార సమతుల్య పోషణపై అవగాహన




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06:
ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల బాపట్ల విద్యార్థులు జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిర కార్యక్రమంలో భాగంగా మంగళవారం పండ్లు, కూరగాయల విలువ జోడింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పండ్లు, కూరగాయలతో ఫ్రెంచ్ ఫ్రైస్, ఆరెంజ్ స్క్వాష్, ఆకు కూరలతో పౌడర్, బొప్పాయి జాం మొదలగు పదార్థాలు తయారు చేయడం వివరించి వాటిని ప్రదర్శించారు. మధ్యాహ్న కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, మహిళలకు ఆహార సమతుల్య పోషణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నపిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు సమతుల్య పోషణ ఎంత ముఖ్యమైనదో తెలియజేశారు. బరువు, ఎత్తు, బాడీ మాస్ ఇండెక్స్( బిఎంఐ) ఉపయోగించి లెక్కించబడింది. వయసుకు తగినట్లు పోషకాహారం తింటే పౌష్టికత వస్తుందని తెలియజేశారు. ఏ ఆహారం ఏ సమయంలో ఎంత మోతాదులో తీసుకోవాలి అని, సరైన ఆహారం జీవులకు వైద్యం అని, అటువంటి ఆహారాన్ని వృధా చేయకుండా క్రమంగా స్వీకరించాలని విద్యార్థులకు,గ్రామస్తులకు తెలియజేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతతో, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎన్ వినోద (అసోసియేట్ ప్రొఫెసర్), డాక్టర్ ఇ. గౌతమి, కళాశాల అధ్యాపకులు వై. అరుణ కుమారి, సునీత, నాగలక్ష్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెద్దన్న పాత్ర పోషించిన కాపులకు అవమానం

## కాపు జేఏసీ చైర్మన్ వేల్పురి శ్రీనివాసరావు



**రాయల్ జర్నలిజం (భట్టిప్రోలు), జనవరి 06:**
రాష్ట్రంలో పెద్దన్న పాత్ర పోషించిన కాపులకు అవమానం జరిగిందని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం భట్టిప్రోలు పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో 24 మంది ప్రము ఖుల జయంతి, వర్ధంతి లను రాష్ట్ర కార్యక్రమాలు గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. స్వర్ణయుగం పాలన అందించిన, దేశ భాష లందు తెలుగు లెస్స అని తెలుగు భాష కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన దక్షిణ భారత దేశ రాజు శ్రీకృష్ణ దేవరాయలు, స్వాతంత్రము కొరకు పోరాటం చేసి వీర మరణం పొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, పల్నాడు జిల్లాకు చెందిన పుల్లరి ఉద్యమ వీరుడు కన్నెగంటి హనుమంతు, పోలవరం జిల్లా రంపచోడవరం కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర వీరుడు ద్వారబందాల చంద్రయ్య నాయుడు, కలియుగ భీముడు కోడి రామ్మూర్తి నాయుడు, మహానటి, దాన శీలి నిస్సంకర సావిత్రి, పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆవరణ నిరాహారదీక్ష చేసి,హత్యకు గురైన విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన్ రంగా లలో ఒక్కరి జయంతి,వర్ధంతి లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకుండా అవమానం చేయడం సిగ్గుచేటన్నారు. పెద్దన్న పాత్ర పోషిస్తూ, ప్రాణాలు పణంగా పెట్టి కాపులు నిర్వహిస్తే కూటమి నేతలకు నిర్లక్ష్యం ఎందుకు అని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు ప్రశ్నించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కాపు ప్రముఖులకు వెంటనే జయంతి, వర్థంతి నిర్వహించి, జిల్లా కు పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. కాపులు ఆత్మా గౌరవం దెబ్బ తీస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని శ్రీనివాసరావు హెచ్చరించారు.

# సాంస్కృతిక సాహిత్య పోటీలలో బీఈసీ విద్యార్థుల ప్రతిభ



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06:**సాంకేతిక, సాంస్కృతిక పోటీల్లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గెలుపొందటానికి చూపిన ప్రతిభ ప్రశంసనీయమని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అభినందించారు. నంబూరు వి .వి .ఐ .టి, గుంటూరు ఆర్.వి. ఆర్. జె. సి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సాంస్కృతిక, క్రీడా ఉత్సవ పోటీల్లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి వివిధ పోటీలలో గెలుపొంది బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతోపాటు సృజనాత్మకతను పెంపొందించే ఇటువంటి పోటీలలో విద్యార్థులు రాణించడం సంతోషంగా ఉందన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో శిక్షణ పొంది , వివిధ పోటీలలో పాల్గొనుటకు కళాశాల అన్ని వసతులను కల్పిస్తుందని తద్వారా విద్యార్థికి ఆత్మవిశ్వాస వృద్ధి,సమిష్టి బాధ్యత పెరుగుతాయని తెలిపారు . బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ కోట. వీర బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం పెంపొందుటకు కళలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమాదేవి మాట్లాడుతూ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని తద్వారా ఆలోచన సామర్థ్యం పెంపొంది అనుకున్న విజయమును సాధించగలరని తెలిపారు .పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కళాశాల సిబ్బంది, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య డి. నిరంజన్ బాబు , ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగ మల్లేశ్వరరావు , స్టాఫ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కే .రాజేంద్ర,డాక్టర్ వీరయ్య , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ పత్రాలు సుమోటోగా విచారిస్తున్నాం : కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06:
కుల ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా తీసుకుని విచారిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పెషల్ సిఎస్ దృష్టికి తీసుకువెళ్లారు. రాజధాని అమరావతి నుంచి డబ్ల్యూ ఆర్ డి స్పెషల్ సి ఎస్ డి సాయి ప్రసాద్, సి సి ఎల్ ఏ చీఫ్ కమిషనర్ జయలక్ష్మి కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెవెన్యూ అంశాలపై మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. కుల ధ్రువీకరణ పత్రాల కొరకు ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు పడకుండా విచారించిన తదుపరి ఆన్ లైన్ లో నిక్షప్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో మూడు లక్షల 94 వేల 172 మంది ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా విచారించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నిక్షప్తం చేశామన్నారు. మూడు లక్షల 25 వేల 834 మంది కుల దృవీకరణ పత్రాల విచారణ పూర్తికాగానే ఆమోదించినట్లు తెలిపారు. మిగిలిన వాటి



విచారణ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. తద్వారా కుల ధ్రువీకరణ పత్రాల కావలసినవారు అంతర్జాలంలో ఎప్పుడైనా చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. జిల్లాలో నిర్వహించిన విచారణ ప్రక్రియను స్పెషల్ సిఎస్ కు కలెక్టర్ వివరించారు. రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలన్నిటిని నిశితంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్లను డబ్ల్యూ ఆర్ డి స్పెషల్ సి ఎస్ .డి.సాయి ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. పునరావృతం అయ్యే అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత ఆర్డిఓలదేనన్నారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణపై ఆర్డీవోలు సమీక్షంచుకోవాలన్నారు. రెవిన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ ఓ ఆర్ పట్టాల సమస్యల పరిష్కారం, ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, కలెక్టరేట్ కోఆర్డినేషన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, ఈ డి ఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి


రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06:
రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిట్టలవానిపాలెం సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూమల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరా తీశారు. మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ లో సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. స్లాట్ బుకింగ్, ఆధార్ అనుసంధానంతో డాక్యుమెంట్ల నిక్షప్తం చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. భూమి మార్కెట్ ధర, ప్రభుత్వ విలువను తెలుసుకొనేందుకు నిజాంపట్నం మండలం మంచి వచ్చిన శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు. ఆముదాలపల్లి గ్రామంలో భూమి మార్కెట్ విలువను తెలుసుకోవడానికి రూ.50లను చలానా కట్టినట్లు కలెక్టర్ కు సదరు వ్యక్తి వివరించారు. చలానా ఆధారంగా ఆన్ లైన్ నుంచి జారీ చేసిన ఆ భూమి మార్కెట్ ధర ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ ప్రక్రియ, అమ్మకందారులు, కొనుగోలుదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, వారి వేలి ముద్రలు, ఐరిష్ నిక్షప్తం చేసే విధానాలను ఆయన పరిశీలించారు. పిట్టలవానిపాలెం మండలంలో 1957 సంవత్సరంలో ఏర్పాటు చేసిన రిజిస్టార్ కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు. రిజిస్టార్ కార్యాలయంలో డాక్యుమెంట్లు, నష్ట్ర నిల్వ గదిని ఆయన పరిశీలించారు. 1957-58 సంవత్సరాల నాటి దస్త్రాలను ఆయన పరిశీలించారు. సబ్ రిజిస్టార్ డిప్యూటేషన్ పై వెళ్లినప్పటికీ



కార్యాలయం సీనియర్ సహాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా చేరాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరావు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# డ్వాక్రా సంఘాల లో ఉన్న ప్రతి మహిళకు బాంక్ లింకేజ్ ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 06 : డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ నందు డి ఆర్ డి ఏ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఉద్యాన పశుసంవర్తక శాఖల అధికారుల తో బ్యాంకు లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, బీసీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలు, బీసీ, ఎస్ సి, ఎస్టి సంక్షమం శాఖల ద్వారా అందజేసే ఉపకార వేతనాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలో ఉన్న మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యలను డి ఆర్ డి ఏ ద్వారా మహిళ సంఘాలకు అందజేయాలన్నారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి పథకాలకు సంబంధించి లక్ష్యలను పూర్తి చేసి సంఘములో ఉన్న ప్రతి మహిళ లక్ష్యధికారిని చేయాల్సిన



బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.బ్యాంక్ లింకేజీ ద్వారా జిల్లాలో మహిళ సంఘాల కు రూ.1289.35 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 4714 సంఘాల కు రూ.592.69 కోట్లు అందజేయడం జరిగిందని, ఉన్నతి పథకం ద్వారా 1450 సంఘాలకు 8 కోట్లు లక్ష్యం కాదా ఇప్పటివరకు 712 సంఘాలకు 4.23 కోట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఎఫ్ఎంఈ పథకము ద్వారా 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను 18 మంది మహిళలకు రూ. 95 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ జి జి కార్ట్ ద్వారా 8 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని, పీఎం ఈజిపి పథకం ద్వారా 27 మందికి రూ. 84 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బ్యాంకు లింకేజీ, పీఎంఎఫ్ పి ఎం ఈ,పి యం జి పి పథకాల కు సంబంధించి మండల వారీగా నివేదిక అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బీసీ, ఎస్సీ, కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్షలను పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థికి సంబంధించి ఉపకార వేతనాలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వారికి అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి రవన్న బీసీ సంక్షమ సాధికారత అధికారిని శివలీల, జిల్లా గిరిజన సంక్షమ శాఖ మరియు సాధికారత అధికారి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగంపై రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 6:
పట్టణంలో ద్విచక్ర వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం బ్రిడ్జి వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రమాణిత హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు జరిగి ప్రాణ నష్టం సంభవిస్తున్న నేపథ్యంలో, సరైన హెల్మెట్ వాడకం ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గిస్తుందని వివరించారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అత్యంత అవసరమని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు పాల్గొని మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి, తమ కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి సేవలు అభినందనీయం



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06
ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బేతనీ కాలనీ, సాల్వేషన్ ఆర్మీ చెంగిస్ ఖాన్ పేటలో గల 170 మంది కుష్టి వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు ఖమ్మం లోని గ్రేస్ సర్వీస్ సొసైటీ బిషప్ ఎం జాబ్ ద్వారా క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా బాపట్ల జిల్లా డిస్టిక్ లెప్రసీ, టీబీ, హెచ్ఐవి అధికారి డాక్టర్ సోమ్లా నాయక్, డిస్టిక్ న్యూక్లియస్ ఆఫీసర్ మహమ్మద్ సాదిక్ సమస్త వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ చే మంగళవారం బియ్యము, నూతన వస్త్రములు దుప్పటను పంపిణీ చేశారు. అంతేకాకుండా వృద్ధుల భోజనశాలకు బియ్యము, కందిపప్పు, వంట నూనె ను పంపిణీ చేసి ఉన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా డిస్టిక్ లెప్రసి, టిబి హెచ్ఐవి అధికారి డాక్టర్ సోమ్లా నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కుష్టి వ్యాదిగ్రస్తులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ బిషప్ జాకబ్ చేయుచున్న సేవలు, సహాయం అభినందనీయం అని ఉన్నారు. సమస్త వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ మా సమస్త ద్వారా 2300 మంది నిరుపేదలు లబ్ధి పొంది ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ లు సుబ్బరాజు, శ్రీనివాస్, గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రతినిధి రమేష్ బేతనీ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06
రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, విజయవాడ ఉ బాపట్ల జిల్లాలో సీఈవో పరస్పర చర్చలురతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, విజయవాడ ముఖ్య కార్యనిర్వాహక అధికారి జి. కృష్ణన్ జనవరి 6న బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మజిస్ట్రేట్ డా. వి. వినోద్ కుమార్ ని, అలాగే జాయింట్ కలెక్టర్ భావన ని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒక



కుటుంబంఉఒక వ్యాపారవేత్త దృష్టిని వివరించడంతో పాటు, బాపట్ల జిల్లాకు ఆర్టిఐహెచ్ అందిస్తున్న మద్దతును, ప్రభుత్వ శాఖలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లకు నిర్మితమైన, సాంకేతిక పరిష్కారాలను అందిస్తున్న గవర్నమెంట్ కనెక్ట్ కార్యక్రమంపై అధికారులకు వివరించారు. ఈ సమావేశం సాఫీగా, సౌహార్దపూర్వకంగా ముగిసింది. జిల్లా పర్యటనలో భాగంగా సీఈవో డా. సర్దార్ బేగ్, అసోసియేట్ డీన్, ఆచార్య ఎన్.జి. రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, డా. ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బాపట్ల ను కలిసి చర్చించారు. అలాగే సెర్ప్ ఎన్జీవో ఉ ఎఫ్పీఓల కార్యదర్శి, బాపట్లతో సమావేశమయ్యారు. ఈ పరస్పర చర్చలు సంస్థాగత సహకారం బలోపేతం చేయడం, వ్యవసాయ ఆధారిత వ్యాపారాల ప్రోత్సాహం, విలువ ఆధిక్యత (వాల్యూ అడిషన్), రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరచడంపై కేంద్రీకృతమయ్యాయి.

# కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు

హైదరాబాద్:ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో ఆమె అభిమానులు చేరుకున్నారు. 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చబోతున్నామని ఆమె ప్రకటించిన వెంటనే, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నేతలు, ఉద్యమ కార్యకర్తలు భారీగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్దకు తరలివచ్చారు.ఈ సందర్భంగా కవిత తన ఇంటి బాల్కనీలో నిలబడి అందరికీ చేతులు జోడించి అభివాదం చేశారు. తర్వాత కిందకు వచ్చి ప్రతి ఒక్కరినీ పలకరించారు. "ఎలా ఉన్నారు? ఇంట్లో అందరూ బాగున్నారా?" అంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కాలం నుంచి తన వెన్నంటి ఉండి, ఇప్పుడు కష్టకాలంలో కూడా మద్దతుగా నిలిచిన ఉద్యమకారులను చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు. కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆమె గొంతు కంపిస్తూ "మీరు లేకపోతే నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. మీరు నా బలం" అంటూ మాట్లాడారు.ఈ సందర్భంలో అక్కడి పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమోగాయి. "జై తెలంగాణ... కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి... తెలంగాణ జాగృతి జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. "ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవితకు అండగా ఉంటాం. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల కోసం పనిచేస్తాం" అని నినదించారు. మరోవైపు, రాజకీయ శక్తిగా అవతరించబోతున్నామంటూ కవిత చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయింది. కవిత రాజకీయ పార్టీని ప్రకటిస్తే... రాష్ట్ర రాజకీయ సమీకరణలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'తృప్తి క్యాంటీన్'లలో తక్కువ ధరలకే బిర్యానీ, భోజనం టిఫిన్లు..




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా తృప్తి క్యాంటీన్లను ప్రవేశపెట్టింది. ఈ క్యాంటీన్లలో తక్కువ ధరకే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని 24 గంటలూ అందించే ఈ క్యాంటీన్లు తిరుపతిలోనూ అందుబాటులోకి రానున్నాయి. మెప్మా ఆధ్వర్యంలో నడిచే ఈ క్యాంటీన్లు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ప్రజల ఆకలి తీర్చనున్నాయి. రెడీమేడ్ కంటైనర్లలో ఏర్పాటు చేసే ఈ క్యాంటీన్లకు సోలార్ విద్యుత్ సౌకర్యం కూడా ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో ప్రారంభించగా.. గ్రామాల్లో కూడా ప్రారంభించాలని నిర్ణయించారు. అన్నా క్యాంటీన్లు మాత్రమే కాదు.. మరో కీలక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. మహిళా సాధికారత లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను తీసుకొస్తోంది. ఇప్పటికే పలు నగరాలు, పట్టణాల్లో ప్రారంభించారు. తాజాగా తిరుపతిలో కూడా తృప్తి క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి.మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఆధ్వర్యంలో నడిచే ఈ క్యాంటీన్లు, తక్కువ ధరకే నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని 24 గంటలూ అందిస్తాయి. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఒక క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి, దాని పనితీరును పరిశీలిస్తారు. విజయవంతమైతే, నగరం అంతటా మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని యోచిస్తున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ఈ తృప్తి క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యం మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యం. తక్కువ ఖర్చుతో మంచి భోజనం అందించడం ద్వారా ప్రజల ఆకలి తీర్చడంతో పాటు, మహిళలకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయి. నాణ్యత విషయంలో రాజీ పడకుండా, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తారు. ఈ తృప్తి క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటుంది. పలు రకాల టిఫిన్లు, బిర్యానీలు రుచికరంగా తక్కువ ఖర్చుతోనే తినొచ్చు.రాష్ట్రవ్యాప్తంగా ఈ తృప్తి క్యాంటీన్లను ఒకేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్యాంటీన్లను రెడీమేడ్ కంటైనర్లలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని క్యాంటీన్లు ఒకేలా కనిపిస్తాయి. వీటిని 26 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పు ఉండే రెడీమేడ్ కంటైనర్లలో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సహకారం అందిస్తున్న సారా సంస్థ, మెప్మా ఎంపికైన వారికి శిక్షణ ఇస్తాయి. క్యాంటీన్ ఏర్పాటుకు అయ్యే ఖర్చులో రూ.13.75 లక్షల వరకు బ్యాంకు రుణం పొందేలా సహాయం చేస్తారు. నగరపాలక సంస్థ అధికారులు స్థలాన్ని చూసి అప్పగిస్తే, అక్కడ కంటైనర్‌ను ఏర్పాటు చేస్తారు. మురుగునీటి పారుదల, తాగునీటి సౌకర్యాలు కూడా కల్పిస్తారు. అంతేకాకుండా ఈ క్యాంటీన్లకు ఉచితంగా సోలార్ విద్యుత్ సౌకర్యం కూడా ఉంటుంది. ట్రేడ్ లైసెన్స్ బాధ్యతను కూడా మెప్మానే తీసుకుంటుంది. ఈ క్యాంటీన్లను ఒక్కరు లేదా సంఘ సభ్యులు కలిసి నిర్వహించుకోవచ్చు.ఏపీ ప్రభుత్వం ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో తృప్తి క్యాంటీన్లు పెట్టాలని సూచనలు ఇచ్చింది. దీనికి అనుగుణంగా, బస్టాండ్‌ల దగ్గర సరైన స్థలాన్ని ఎంపిక చేసే బాధ్యతను కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ తీసుకున్నారు. ఈ క్యాంటీన్ల ఏర్పాటు ప్రక్రియను త్వరలోనే ప్రారంభిస్తారు. కొత్తగా ఏర్పాటు చేసే ఈ క్యాంటీన్ల నిర్వహణ ఎలా ఉంటుందో ముందుగా అధ్యయనం చేస్తారు. ఆ తర్వాత, ఈ క్యాంటీన్లను మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ క్యాంటీన్ల ద్వారా ప్రజలకు తక్కువ ధరకే ఆహారం అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

# ఆ ఆస్పత్రిలో రూ.20లక్షల సర్జరీ ఉచితంగా చేస్తారు..

అమరావతి :తిరుమల శ్రీవారి పేరుతో టీటీడీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ముఖ్యంగా, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా అత్యున్నత వైద్యం అందిస్తోంది. రూ.20 లక్షల విలువైన గుండె మార్పిడి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేస్తూ ఎంతోమంది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. త్వరలో రూ.260 కోట్లతో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది.తిరుమల శ్రీవారి పేరుతో టీటీడీ ఆధ్వర్యంలో ఎన్నో ట్రస్టులు నిర్వహిస్తున్నారు. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్, అలాగే టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు. తిరుపతిలోని టీటీడీ శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా అత్యున్నత వైద్య సేవలు అందిస్తోంది. ఎంతోమంది పిల్లల ప్రాణాలను నిలబెడుతోంది. గుండెలో రంధ్రాలు, రక్తనాళాల సమస్యలు, రెండు గదుల గుండెతో జన్మించడం వంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న చిన్నారులకు చికిత్స అందుతోంది. నెలలు నిండకుండానే పుట్టిన పిల్లల్లో గుండె బలహీనంగా ఉన్నా, వారికి కూడా ఇక్కడ వైద్యం అందించి, కొత్త జీవితాన్ని అందిస్తున్నారు. ఈ ఆసుపత్రి పేదరికం కారణంగా సరైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్న ఎంతోమంది కుటుంబాలకు అండగా నిలుస్తోంది. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ హృదయాలయం, చిన్నారుల గుండెల్లో కొత్త ఆశలు నింపుతోంది.సాధారణంగా గుండె మార్పిడి ఆపరేషన్లకు సుమారు రూ.20 లక్షల వరకు ఖర్చవుతాయి. అయితే తిరుపతిలోని టీటీడీ శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మాత్రం ఈ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా చేస్తున్నారు. అంతేకాకుండా ఏడాది పాటు అవసరమైన మందులను కూడా అందిస్తున్నారు. గత రెండేళ్లలో ఇలా 23 గుండె మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఆపరేషన్లలో భాగంగా అమర్చిన గుండె సరిగ్గా పనిచేయకపోవడం, రోగులు మందులను సక్రమంగా వాడకపోవడం, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తడం వంటి కారణాల వల్ల ఆరుగురు రోగులు ఏడాది తర్వాత మరణించినట్లు వైద్యులు తెలిపారు. అయినప్పటికీ, గుండె మార్పిడి చేయించుకున్న వారిలో 75 శాతం మంది ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారు. ఈ ఉచిత సేవలు గుండె జబ్బులతో బాధపడుతున్న ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది.టీటీడీ ఆధ్వర్యంలోశ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. రూ.260 కోట్ల ఖర్చుతో 350 పడకల సామర్థ్యంతో ఈ ఆస్పత్రి త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ఆసుపత్రిలో 90 శాతం పనులు పూర్తి చేశారు. మరో రెండు నెలల్లో అందుబాటులోకి రానున్న ఈ ఆసుపత్రిలో గుండె, కాలేయం, మూత్రపిండాలు, బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (ఎముకల మజ్జ మార్పిడి) వంటి అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయనున్నారు. అవయవ మార్పిడికి అత్యంత కీలకమైనది అవయవాలను సకాలంలో తరలించడం. ఈ సమస్యను అధిగమించడానికి.. దాతల నుంచి సేకరించిన అవయవాలను నేరుగా తరలించడానికి.. ఆసుపత్రి భవనంపైనే హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల అవయవాలను వేగంగా, సురక్షతంగా ఆసుపత్రికి చేర్చవచ్చు.తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం.. ఈ ఉచిత వైద్య సేవలు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా అందుబాటులోకి వచ్చాయి. పిల్లల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. అవయవ మార్పిడి అవసరమైన పిల్లలకు, వారి కుటుంబాలకు ఎంతో ఊరట దక్కుతోంది. ప్రాణదానం ట్రస్టు అవయవాల తరలింపునకు అయ్యే ఖర్చులను భరిస్తోంది. అయితే రోగుల ప్రయాణ ఖర్చులను వారే భరించాల్సి ఉంటుంది. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న అర్హులైన పిల్లల తల్లిదండ్రులు, నేరుగా ఎస్పీసీహెచ్ ఆస్పత్రికి వచ్చి తమ పిల్లలకు అవసరమైన వైద్య సహాయం పొందవచ్చు. ఈ వైద్య సేవలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9391848680, 0877 2264874 లకు సంప్రదించవచ్చు. ఈ నంబర్లలో కాల్ చేసి, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు ప్రక్రియ వంటి వివరాలను తెలుసుకోవచ్చు. ఈ ఉచిత వైద్య సేవలు ఎంతో మంది పిల్లల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయి.

# ప్రభుత్వ వైద్యశాలల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 06

ప్రభుత్వ వైద్యశాలల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలియజేశారు. మంగళవారం వేమూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఇన్ పేషెంట్ బ్లాకును ఆయన ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జరీనా ఫర్విన్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అత్యాధునిక పరికరాలు వసతులు కల్పించి పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలలో వైద్య ఆరోగ్య రంగాన్ని విచ్చిన్నం చేశారని తిరిగి సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మాణం చేయకుండా అలసత్వం చేసిన గత ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పురం నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటుంటే జగన్ మోహన్ రెడ్డి నాన యాగి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ప్రైవేటు వైద్యశాలలో వైద్యం ఎలా ఉన్నా చూసేందుకు మాత్రం మంచిగా ఉంటుందని, అదే రీతిలో అధికంగా డబ్బు కూడా ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ఎంతో అనుభవంతో కూడిన వైద్యులు అందుబాటులో ఉండి, వైద్య సేవలు అందిస్తున్నారని ఆ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఆపరేషన్ థియేటర్ ను, వార్డులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డి సి హెచ్ ఓ పద్మావతి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు ఉసా రాజేష్, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరహరి ప్రసాద్, తాహసిల్దార్ సుశీల, ఎంపీడీవో రవికుమార్, వివిధ శాఖల అధికారులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


# శ్రీశైలం వెళ్లే భక్తులకు పండగే.. ఇకపై ఉచితంగానే, తిరుమల తరహాలోనే ఇక్కడ కూడా

అమరావతి : శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో స్వచ్ఛందంగా సేవలు అందించాలనుకునే శివసేవకుల కోసం దేవస్థానం ఆన్‌లైన్ నమోదు సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తెలుగు రాష్ట్రాలతో పాటుగా దేశవ్యాప్తంగా శ్రీశైలం మల్లన్న భక్తుల వినతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈవో తెలిపారు. శివ సేవకులకు గుర్తింపు కార్డు, స్కార్ఫ్ అందిస్తారు. దర్శన టిక్కెట్లు, వసతి, విరాళాల కోసం కూడా ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి.శ్రీశైలం మల్లన్న భక్తులకు అధికారులు శుభవార్త చెప్పారు. మల్లన్న క్షేత్రంలో స్వచ్ఛందంగా సేవలు అందించాలనుకునే శివసేవకుల కోసం దేవస్థానం ఒక కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై భక్తులు ఆన్‌లైన్‌లోనే తమ సేవకుల నమోదును పూర్తి చేసుకోవచ్చు. ఈ విషయాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న శివభక్తుల వినతులను పరిగణనలోకి తీసుకుని, దేవదాయశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం దేవస్థానం పరిపాలనా భవనంలో జరిగిన సమావేశంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, సేవా విధివిధానాలపై చర్చించిన అనంతరం అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శివసేవకుల కోసం నియమ నిబంధనలు, దరఖాస్తు విధానం వంటి విషయాలపై అవగాహన కల్పించడానికి ఒక చిన్న పుస్తకాన్ని కూడా అందిస్తారు. క్షేత్రంలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.శ్రీశైలంలో సేవకులకు దేవస్థానం ప్రత్యేక గుర్తింపు కార్డును అందజేస్తుంది. అలాగే అధికారిక చిహ్నంతో కూడిన స్కార్ఫ్‌ను కూడా అందిస్తారు. ఈ కొత్త విధానం ద్వారా.. దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా భక్తులు సులభంగా శివసేవకులుగా నమోదు చేసుకోవచ్చు. ఇది భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు తెలిపారు. గతంలో తిరుమల శ్రీవారి ఆలయంలో మాత్రమే ఇలా సేవకులకు అవకాశం దక్కేది.. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు సేవలు అందించేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం దేవాదాయశాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు ఆలయాల్లో భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని సేవలు అందిస్తున్నారు. తాజాగా మల్లన్న క్షేత్రంలో కూడా శివ సేవకులకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు



వెల్లడిస్తారు.. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. భక్తులు ఈ సేవల్ని ఉచితంగానే అందిస్తారు.ఆన్‌లైన్‌లో శివ సేవకులుగా నమోదు చేసుకునేందుకు మాత్రమే కాదు.. శ్రీశైలం మల్లన్న దర్శన టిక్కెట్లు, వసతి గదులు, ఇతర సేవలకు టిక్కెట్లు, విరాళాలు అందించేందుకు ఆన్‌లైన్ సేవలు అందబాటులోకి వచ్చాయి. శ్రీశైలం ఆలయ వెబ్‌సైట్‌తో పాటుగా ఏపీ ప్రభుత్వం మన మిత్ర వాట్సాప్ సేవల ద్వారా కూడా వీటిని బుక్ చేసుకునే అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే.

# ఏపీ విద్యాశాఖలో ఏదో తప్పు జరుగుతోంది..! ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..




అమరావతి : విద్యాశాఖ అధికారుల తీరుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా.. ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడింది. ఉన్నతాధికారుల తీరుపై అనుమానం వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)పై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. ఫిబ్రవరి 4న పీడీ కోర్టుకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పార్ట్-టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న వారు.. తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాల్ చేసిన కేసులో హైకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై హైకోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ ప్రభుత్వంలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు కోర్టు ఉత్తర్వులంటే కనీస మర్యాద లేకుండా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తున్నారు కాబట్టి.. తమని ఎవరు ఏం చేయలేరనే భావనతో ఉన్నాతాధికారులు ఉన్నారనిపిస్తోందని హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వుల అమల్లో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. కోర్టు ఆదేశాలకు కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఈ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని చూస్తున్నారా? అంటూ హైకోర్టు నిలదీసింది. ఉన్నతాధికారుల ఆలోచన అదే అయితే.. వారిని ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ హెచ్చరించింది.కాగా, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ఏదో తప్పు జరుగుతోందని హైకోర్టు అనుమానం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలు, ఉన్నతాధికారులు కోర్టుకిచ్చిన హామీలను.. దిగువస్థాయి సిబ్బంది కూడా తేలిగ్గా తీసుకుంటున్నారని పేర్కొంది. విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు.. రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావుపై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. ఫిబ్రవరి 4న ఆయన స్వయంగా కోర్టుకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ విషయంపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మతో కూడిన ధర్మాసనం.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పార్ట్-టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న వారు.. తమను మధ్యలోనే తొలగించడాన్ని 2023లో హైకోర్టులో సవాల్ చేశారు. దీంతో వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. ఈ తీర్పును అధికారులు అప్పీల్ చేశారు. అయితే కోర్టు ఆదేశాలను అమలు చేస్తామని.. గత విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది హామీ ఇచ్చారు.కాగా, ఆ హామీకి విరుద్ధంగా విజయనగరం ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)వ్యవహరించారని పిటిషనర్లు వాదించారు. పీజీటీలను ఇతర స్థానాలకు ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. నిర్దిష్ట జీతం కాకుండా గంటల చొప్పున వేతనం లెక్కగట్టారని కోర్టుకు నివేదించారు. దీంతో అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే విజయనగరం పీడీ చేసిన పనికి.. రాష్ట్ర స్థాయి పీడీని బాధ్యుడిని చేయడం సరికాదని ప్రభుత్వ తరఫున న్యాయవాది కోర్టులో వాదించారు. దీనిపై స్పందించిన కోర్టు.. ఉన్నాతాధికారులు కేవలం ఆదేశాలు ఇవ్వడానికే కాదని.. వాటి అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేసింది. అందుకే ఆయనకు కోర్టు ధిక్కరణ నోటీసులు ఇచ్చామని పేర్కొంది హైకోర్టు.

# వైసీపీ బిగ్ షాక్..! ఆదోని కాలేజ్ బిడ్ వేసింది డాక్టర్ కూడా కాదా ?




అమరావతి :ఏపీలో గత వైసీపీ హయాంలో తెచ్చిన మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్మాణం కోసం కూటమి సర్కార్ తాజాగా టెండర్లు పిలిచింది. ఇలా మొత్తం నాలుగు మెడికల్ కాలేజీల నిర్మాణానికి టెండర్లు పిలిస్తే అందులో కేవలం ఆదోనీ కాలేజీ కోసం మాత్రం కిమ్స్ ఆస్పత్రి నుంచి టెండర్ వచ్చినట్లు ముందు ప్రకటించింది. ఆ తర్వాత కిమ్స్ తమకు సంబంధం లేదని చెప్తే, సారీ అందులో పనిచేసే డాక్టర్ ప్రేమ్ చంద్ షా ఈ టెండర్ వేశారని వెల్లడించింది. దీంతో విపక్ష వైసీపీకి కొత్త అస్త్రాలు దొరికాయి.ఈ నేపథ్యంలో ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం బిడ్ దాఖలు చేసిన కిమ్స్ ఆస్పతి డాక్టర్ ప్రేమ్ చంద్ షా ఎవరని వైసీపీ వెతకడం మొదలుపెట్టింది. ఇందులో మరో షాకింగ్ వాస్తవం వెల్లడైందని పార్టీ నేత పేర్ని నాని తాజాగా ప్రకటించారు. కిమ్స్ ఆసుపత్రిలో బాత్రూంలు కడిగే వాడితో ఆదోని మెడికల్ కాలేజీకి టెండర్ వేయించారని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 26 కిమ్స్ ఆసుపత్రుల్లో ప్రేమ్ చంద్ షా అనే డాక్టర్ లేడని తేలిందని పేర్ని నాని వెల్లడించారు.ఎక్కడో ఒక దగ్గర బాత్రూములు కడిగే అతను ఉన్నాడు అతని పేరు చివర షా కూడా లేదు, అదీ మీ భాగోతం అంటూ టీడీపీపై వైసీపీ నేత పేర్ని నాని సెటైర్లు గుప్పించారు. చంద్రబాబు వంట మనుషులతో ఎంఓయూ చేసుకున్నాడు అని గతంలో కేసీఆర్ అన్నారని, ఇప్పుడేమైంది మరి బాత్రూములు కడిగే వాడితో టెండర్ వేయించలేదా? అని పేర్ని ప్రశ్నించారు. మా కిమ్స్ ఆసుపత్రిలో ప్రేమ్ చంద్ షా అనే డాక్టర్ ఉన్నాడు అని యాజమాన్యంతో లేఖ విడుదల చేయిస్తే, తాను చంద్రబాబు నాయుడికి శిరస్సు వంచి బహిరంగ క్షమాపణ చెప్తానని ఏపీ మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు.

# డీఎంకేకు కాంగ్రెస్ షాక్ ! విజయ్ తో కొత్త కూటమి ?

ఈ ఏడాది చివర్లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే పటిష్టంగా కనిపిస్తున్న డీఎంకే-కాంగ్రెస్ కూటమితో పాటు బీజేపీ-అన్నాడీఎంకే కూటమి, విజయ్ పార్టీ టీవీకే, ఇతర చిన్నా చితకా పార్టీలు ఎన్నికల దిశగా వ్యూహప్రతివ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. అలాగే వచ్చే ఎన్నికల్లో సీట్ల బేరసారాలు కూడా మొదలైపోయాయి. ఇదే క్రమంలో అధికార కూటమిలో ప్రధాన పార్టీ డీఎంకే చేసిన ఓ ప్రతిపాదన నచ్చని కాంగ్రెస్ షాకిచ్చింది.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 32 సీట్లు కేటాయిస్తామని డీఎంకే నుంచి ప్రతిపాదన వచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీ కనీసం 40 సీట్లు అయినా ఇవ్వాలని కోరుతోంది. అంతే కాదు వచ్చే ఎన్నికల్లో గెలిస్తే అధికారంలో వాటా కూడా కావాలని డిమాండ్ చేస్తోంది. కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీల్ని గెలిపించుకోవడం మాత్రమే కాదు కూటమి అధికారంలోనూ వాటా ఇస్తేనే మీతో పొత్తుల ఉంటాం లేకపోతే మా దారి మేం చూసుకుంటాం అంటూ డీఎంకేను బ్లాక్ మెయిల్ చేస్తోంది. దీంతో డీఎంకేకు షాకులు తప్పట్లేదు.డీఎంకే 40 సీట్లు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో కనీసం 38 సీట్లు అయినా ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు బేరం పెట్టారు. అయితే దీనికి కూడా డీఎంకే అంగీకరించదన్న అంచనాతో హీరో విజయ్ పార్టీ టీవీకేతో జట్టు కట్టి కొత్త కూటమి ఏర్పాటు చేస్తామంటూ హెచ్చరికలు మొదలుపెట్టింది. విజయ్ పార్టీతో పొత్తుపై తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రతిపాదనలు పంపుతున్నట్లు కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాకూర్ వెల్లడించారు. దీంతో కొత్త కూటమి చర్చ మొదలైంది.మరోవైపు భావజాలం ప్రకారం తాము కాంగ్రెస్ కు అనుకూలమంటూ తాజాగా విజయ్ పార్టీ టీవీకే అధికారప్రతినిధి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు ఇదే ప్రకటనతో అలర్ట్ అయిన బీజేపీ.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలతో తమ కూటమిలో చేరాలని విజయ్ ను సంప్రదిస్తోంది. అయితే రాష్ట్రంలో ఇప్పటికే పాపులారిటీ పెంచుకునే పనిలో ఉన్న విజయ్ ఒంటరిగానే పోటీ చేసి గెలవాలని కోరుకుంటున్నారు. తప్పనిసరైతే మాత్రం చివరి నిమిషంలో పొత్తులకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

# రోడ్ యాక్సిడెంట్స్ బాధితులకు కేంద్రం తీపికబురు!

హైదరాబాద్: రోడ్డు ప్రమాదాలు అనూహ్యంగా జరుగుతుంటాయి. ఒక్క క్షణంలోనే కుటుంబాల జీవితాలను తలకిందులు చేసే ప్రమాదాలు ఎన్నో. ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదానికి గురైన బాధితులు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం యాక్సిడెంట్ విక్టిమ్ కాంపెన్సేషన్ స్కీమ్ ను అమలు చేస్తుంది. ఈ పథకం ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది.ఈ పథకం ప్రకారం, హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వమే నేరుగా పరిహారం చెల్లిస్తుంది. ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలైతే వారికి ఆర్థిక సహాయం అందజేస్తారు. ముఖ్యంగా ప్రమాదానికి కారణమైన వాహన యజమాని వివరాలు తెలియని సందర్భాల్లో కూడా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుంది. 2025లో ప్రారంభించబడిన ఈ పథకం రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వారికి నగదు రహిత చికిత్సను అందిస్తుంది.రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఈ పథకం కోసం ఎటువంటి ఖర్చులు చెల్లించాల్సిన అవసరం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎంపానెల్ అయిన ఆసుపత్రులలో ఉచిత వైద్య సంరక్షణను పొందే అవకాశం ఉంది. ఈ పథకం కింద బాధితులు ఒక లక్ష యాభై వేల రూపాయల వరకు నగదు రహిత చికిత్సను పొందుతారు.రోడ్డు క్యాటగిరి తో సంబంధం లేకుండా ఏ రకమైన మోటారు వాహనంతోనైనా సంబంధం ఉన్న ఏ రకమైన రోడ్డు ప్రమాదానికి అయినా సరే ఈ పథకం వర్తిస్తుంది. ఆయుష్మాన్ భారత్ మరియు ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద నమోదు చేయబడిన ఆసుపత్రులలో ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందుతుంది. దీనికోసం ప్రమాదం జరిగిన మొదటి ఏడు రోజుల్లో అయ్యే వైద్య ఖర్చులు ఆర్థిక కవరేజీలో ఉంటాయి.ప్రమాద బాధితుడికి ఆధార్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే ఈ స్కీం కవరేజ్ కు ఉపయోగపడుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలి. అనంతరం ఆసుపత్రి నివేదికలు, గుర్తింపు పత్రాలు సమర్పించి దరఖాస్తు చేయాలి. సంబంధిత జిల్లా కలెక్టర్ లేదా మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ద్వారా దరఖాస్తులను పరిశీలించి పరిహారం మంజూరు చేస్తారు.ఈ పథకం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలలో రోడ్డు ప్రమాదాల బారినపడి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రులలో చికిత్స పొందే వారికి లక్ష యాభై వేల రూపాయల వరకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందుతుంది. చాలామంది ఈ పథకం పైన అవగాహన లేకపోవడం వల్ల ప్రయోజనాన్ని పొందలేకపోతున్నారు. అయితే రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ఈ పథకం వర్తించాలి అంటే నేషనల్ హెల్త్ ఏజెన్సీ హెల్ప్ లైన్ నెంబర్ 14555కు కాల్ చేయండి. ప్రమాద బాధితులకు సంబంధించిన సహకారం అందించడానికి వారు మీకు సహాయం చేస్తారు.

# సంక్రాంతి ప్రయాణానికి టెన్షన్ లేదు.. 5,500 పైగా స్పెషల్ బస్సులు..




హైదరాబాద్: సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారికి తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ నుంచి తెలంగాణ, ఏపీలోని పలు జిల్లాలకు 5,500 పైగా స్పెషల్ బస్సులు నడపనుంది. జనవరి 9 నుంచి ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి రానున్నాయని ఆర్టీసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ముందస్తు ఆన్‌లైన్ బుకింగ్ కోసం కూడా ఎక్కువ సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా, బీహెచ్ఈఎల్ ప్రాంతం నుంచి కూడా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఆర్సీపురం డిపో నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు స్పెషల్ బస్సులు నడుపుతోంది.తెలుగు వారికి ముఖ్యమైన పండుగ సంక్రాంతి. విద్య, ఉద్యోగం, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారు.. పండగ పూట సొంతూళ్లలో సంతోషంగా గడపాలని భావిస్తారు. అందుకోసం వ్యయప్రయాసాలకోర్చి సంక్రాంతికి ఊరికి వెళ్లాలనుకుంటారు. అయితే సంక్రాంతి సమయంలో రైళ్లలో టికెట్లు దొరకడం కష్టంగా ఉంటుంది. ఇక ప్రైవేటు ట్రావెల్స్ యజమాన్యాల దోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పండుగ సమయంలో రద్దీని అదనుగా చేసుకుని ఛార్జీలతో నిలువు దోపిడీ చేస్తారు. ఈ నేపథ్యంలో పండుగకు సొంతూరుకు వెళ్లే వారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) శుభవార్త చెప్పింది. ప్రయాణికుల సౌకర్యార్థం స్పెషల్ బస్సులు ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేందుకు సిద్ధమైంది.సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి తెలంగాణ, ఏపీలోని పలు జిల్లాలకు 5,500 పైగా స్పెషల్ బస్సులు నడిపేలా తెలంగాణ ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణలోని జిల్లాలకు మూడురోజుల్లో 2,500కు పైగా బస్సులు నడపనున్నట్లు సమాచారం. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు 3 వేల వరకు స్పెషల్ బస్సులు నడిపేలా టీజీఎస్ ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు ఒకట్రెండు రోజుల్లో సంక్రాంతి స్పెషల్ బస్సుల వివరాలు ప్రకటిస్తామని తెలంగాణ ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా జనవరి 9 (శుక్రవారం) నుంచి ప్రత్యేక సర్వీసులు నడిపేలా ఆర్టీసీ బస్సులు సిద్ధం చేస్తోంది. కాగా, ముందుగా రిజర్వేషన్ చేసుకునేందుకు వీలుగా.. పెద్దసంఖ్యలో బస్సులను అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు.హైదరాబాద్‌లోని శివారు ప్రాంతాల నుంచి కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తోంది తెలంగాణ ఆర్టీసీ. ఆర్సీపురం డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపేందుకు సిద్ధమైంది. ఆర్సీపురం నుంచి మియాపూర్, కేపీహెచ్‌బీ, ఔటర్ రింగ్ రోడ్ మీదుగా.. ఏపీలోని అమలాపురం, కాకినాడ, నర్సాపురం, విశాఖపట్నం, రాజమండ్రి, పోలవరం, గుంటూరు, చీరాల, విజయవాడతోపాటు తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. ఈ మేరకు బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధా సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.కాగా, ఆర్సీపురం డిపో నుంచి నడిచే సంక్రాంతి ప్రత్యేక బస్సులు.. జనవరి 9 నుంచి 13 వరకు అందుబాటులో ఉంటాయని డిపో మేనేజర్ సుధా చెప్పారు. ఈ బస్సుల కోసం ముందస్తు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చని వెల్లడించారు. అందుకోసం ఆర్టీసీ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవాలని చెప్పారు. ఈ స్పెషల్ బస్సులకు సంబంధించి ఇతర సమాచారం కోసం 9959226149 నెంబరుకు కాల్ చేయాలని వెల్లడించారు. అయితే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేలా ఏర్పాట్లు చేస్తున్నామని డిపో మేనేజర్ సుధా తెలిపారు.

# ఫ్రీ కరెంట్, గ్యాస్ సబ్సిడీ మీకు రావడం లేదా..? కొత్తగా దరఖాస్తు చేయాలా..? అయితే ఇదిగో పరిష్కారం..




హైదరాబాద్: తెలంగాణలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు అర్హులై ఉండి.. ఇప్పటికీ లబ్ధి పొందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. గతంలో దరఖాస్తు చేయని వారు లేదా దరఖాస్తులో తప్పులున్న వారు ఇప్పుడు నేరుగా తమ సమీపంలోని ఎంపీడీఓ లేదా మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రజా పాలన అధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రజా పాలనలో అందిన సుమారు 1.25 కోట్ల దరఖాస్తులను ఇప్పటికే పరిశీలించారు. చిరునామా మారిన వారు లేదా కొత్త రేషన్ కార్డు ఉన్నవారు కూడా ఈ కార్యాలయాల్లో వివరాలు అప్‌డేట్ చేసుకోవచ్చు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందించనున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి , మహాలక్ష్మి పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు ముమ్మరం చేసింది. గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు లేదా దరఖాస్తులో తప్పులు దొర్లి లబ్ధి పొందని వారు ఇప్పుడు నేరుగా తమ సమీపంలోని ఎంపీడీఓ (ఓఖఊా) కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రభుత్వం దాదాపు 1.25 కోట్లకు పైగా దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం సుమారు 90 లక్షల మంది, మహాలక్ష్మి పథకం కింద రూ. 500 కే గ్యాస్ సిలిండర్ కోసం దాదాపు 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే.. ఆధార్ కార్డు అనుసంధానం కాకపోవడం, చిరునామా తప్పుగా ఉండటం లేదా రేషన్ కార్డు వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాల వల్ల కొంతమందికి ఇంకా ఈ పథకాలు అందడం లేదు.అర్హులైన ఎవరూ నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీసు, మున్సిపల్ వార్డుల్లో ప్రజా పాలన అధికారులను నియమించింది. మీరు నివాసం మారినా లేదా విద్యుత్ మీటర్ నంబర్ తప్పుగా నమోదైనా.. ఇప్పుడు ఆ వివరాలను సంబంధిత కార్యాలయాల్లో అప్‌డేట్ చేసుకోవచ్చు.అప్పట్లో దరఖాస్తు చేసుకోని వారు ఇప్పుడు కొత్తగా అప్లై చేసుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు) , విద్యుత్ బిల్లు కాపీలను వెంట తీసుకెళ్లాలి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో వెల్లడించిన ప్రకారం.. ఇప్పటికే లక్షలాది మందికి సున్నా విద్యుత్ బిల్లులు అందుతున్నాయి. అలాగే... మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ అందించే పథకంలో.. గ్యాస్ సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అవుతోంది. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అర్హత ఉంటే వెంటనే పథకంలో చేరుస్తారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందడమే లక్ష్యమని ఆయన స్పష్టం చే శారు.

# హైదరాబాద్‌లో అతి పెద్ద స్టీల్ బ్రిడ్జి.. రూ.4,263 కోట్లతో నిర్మాణం.. ఆ రూట్లో ఇక నో ట్రాఫిక్



హైదరాబాద్: హైదరాబాద్‌లో త్వరలో అతిపెద్ద స్టీల్ బ్రిడ్జి రానుంది. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు రూ.4,263 కోట్లతో 18.15 కి.మీ. పొడవున నిర్మిస్తున్న ఈ వంతెనతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. 11.52 కి.మీ. స్టీల్ బ్రిడ్జి, ఆపై అండర్ గ్రౌండ్ టన్నెల్ తో పాటు, సికింద్రాబాద్ నుంచి నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు మార్గం సుగమం కానుంది. మూడు సంవత్సరాల్లో నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. మరో 2 నెలల్లో పనులు ప్రారంభం కానున్నాయి.హైదరాబాద్ నగరంలో త్వరలోనే అతి పెద్ద స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. సుమారు రూ. 4,263 కోట్ల వ్యయంతో నిర్మిస్తోన్న ఈ స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు కొంత మేర తీరుతాయి. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు ఈ స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. మొత్తం 18.15 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో.. 11.52 కిలోమీటర్ల మేర స్టీల్ బ్రిడ్జి రానుంది. ఆ తర్వాత హకీంపేట వద్ద అండర్ గ్రౌండ్ టన్నెల్ నిర్మిస్తారు.ప్రస్తుతం నగరంలో ఒక స్టీల్ బ్రిడ్జి ఉంది. ఇందిరాపార్క్ నుంచి వీఎస్టీ వరకు జీహెచ్ఎంసీ అధికారులు దీన్ని నిర్మించారు. ఈక్రమంలో హెచ్ఎండీఏ (ఊఓఆం) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ 2 ను స్టీల్ బ్రిడ్జిగా నిర్మించాలని నిర్ణయించారు. దీని నిర్మాణం పూర్తయితే.. ఇది నగరంలోనే అతిపెద్ద స్టీల్ బ్రిడ్జిగా నిలవనుంది. హెచ్ఎండీఏ చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో భాగంగా ఇప్పటికే ప్యారడైజ్ జంక్షన్ నుంచి బోయిన్‌పల్లి డెయిరీ ఫామ్ వరకు 5.18 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్? 1 నిర్మాణాన్ని ప్రారంభించారు. రెండో ఎలివేటెడ్ కారిడార్-2ను త్వరలో ప్రారంభించనున్నారు.కారిడార్-2 నిర్మాణానికి సంబంధించిన అధికారులు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. త్వరలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకోసం మొత్తం 192 ఎకరాల భూమిని సేకరించనున్నారు. దీనిలో 114.50 ఎకరాలు రక్షణ శాఖ భూములు కాగా.. మిగిలిన భూమి ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు 967 నిర్మాణాలను తొలగించనున్నారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే.. నగరవాసులు సికింద్రాబాద్ నుంచి నేరుగా ఔటర్ రింగ్ రోడ్డు (ూఖీఖీ) వరకు, అక్కడి నుంచి రాజీవ్ రహదారికి వెళ్లడం మరింత సులువు అవుతుంది. ప్రస్తుతం ఈ మార్గంలో నిత్యం భారీ ట్రాఫిక్‌తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా కరీంనగర్, సిద్ధిపేట, గజ్వేల్ వెళ్లే రహదారిలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్‌లు నిర్మిస్తోంది. ఇప్పటికే భూసేకరణ కసరత్తు పూర్తి చేశారు.ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. మరో రెండు నెలల్లో పనులు ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. అయితే ముందుగా ఈ మార్గంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడర్ నిర్మించాలని భావించారు. అంటే పై భాగంలో మెట్రో.. కింద రోడ్డు మార్గాన్ని నిర్మించాలని భావించినా.. దాని నిర్వహణ సాధ్యం కాదని.. ప్రస్తుతం స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి మొగ్గు చూపారు.ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుంది. ఉదాహరణకు సిద్ధిపేట్ నుంచి శామిర్‌పట్ వరకు రావడానికి గంట సమయం పడితే.. అక్కడ నుంచి జేబీఎస్ చేరకోవడానికి గంట కన్నా ఎక్కువ సమయం పడుతుంది. ఈ సమస్య పరిష్కారం కోసం ఈస్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ఎన్‌హెచ్-44 రూట్‌లో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని అధికారులు వెల్లడించారు.

# Israel Strikes Iran's Arak Heavy Water Reactor

Israel has attacked Iran's Arak heavy water reactor, Iranian state television said Thursday. The report said there was "no radiation danger whatsoever" and that the facility had already been evacuated before the attack.The State Department has begun evacuating nonessential diplomats and their families from the US embassy in Israel as hostilities between Israel and Iran intensify and President Donald Trump warns of the possibility of getting directly involved in the conflict. A government plane evacuated a number of diplomats and family members who had asked to leave the country Wednesday, said two US officials who spoke on condition of anonymity to describe sensitive diplomatic movements.There was no indication of how many diplomats and family members departed on the flight or how many may have left by land routes to Jordan or Egypt. The flight came shortly before US Ambassador to Israel Mike Huckabee announced on X that the embassy was making plans for evacuations by plane and ship for private American citizens. Hours after Huckabee's tweet, however, the State Department's Bureau of Consular Affairs tweeted that "we have no announcement about assisting private US citizens to depart at this time" from Israel or the Palestinian territories.The State Department didn't explain the discrepancy but said in response to questions that it is considering all options and "will alert the US citizen community if there is additional information to share regarding departure options". It added that it is providing information about routes out of Israel to Americans who want to leave "by their own means" and urged them to go as soon as it's safe to do so. Of the diplomats, the State Department said earlier that "given the ongoing situation and as part of the embassy's authorised departure status, mission personnel have begun departing Israel through a variety of



means"."Authorised departure" means that nonessential staff and the families of all personnel are eligible to leave at government expense. The evacuations, comments from the White House and shifting of American military aircraft and warships into and around the Middle East have heightened the possibility of deepening US involvement in a conflict that threatens to spill into a wider regional war. Trump has issued increasingly pointed warnings about the US joining Israel in striking at Iran's nuclear programme, saying Wednesday that he doesn't want to carry out a US strike on the Islamic Republic but suggesting he is ready to act if it's necessary.The State Department also has steadily ramped up its warnings to American citizens in Israel and throughout the region, including in Iraq. Last week, ahead of Israel's first strikes on Iran, the department and the Pentagon put out notices announcing that the US embassy in Baghdad had ordered all nonessential personnel to leave and that the Defence Department had "authorised the voluntary departure of military dependents from locations across the Middle East.Those warnings have increased as the conflict has intensified, with the embassy in Jerusalem authorising the departure of nonessential staff and families over the weekend and ordering remaining personnel to shelter in place until further notice. The embassy has been closed since Monday and will remain shut through Friday.

# Israel’s precision warfare

Israel operates in the hush of calculated silence. At the heart of this doctrine lies Mossad, Israel’s legendary intelligence agency, whose quiet efficiency and chilling accuracy have turned modern warfare into a ghost operationIn a world of noisy wars and chaotic battlefields, Israel prefers silence. It doesn’t declare war with megaphones — it whispers through precision. It doesn’t drop bombs in bulk — it strikes with surgical clarity. And more often than not, it leaves no trace, only questions and consequences. The recent string of covert attacks deep inside Iran has once again shown that Israel’s sharpness is unmatched.A top Iranian military commander is gone — eliminated without a single alarm. The Natanz nuclear facility, considered a cornerstone of Iran’s nuclear ambitions, was hit again — crippling not just infrastructure but pride.In Gaza, Yahya Sinwar, the elusive Hamas mastermind, was reportedly killed in a tunnel strike. And all this without a single Israeli boot crossing the border. That is not just power. That is precision. At the heart of this lies Mossad — Israel’s legendary intelligence agency. It is not the biggest, but arguably the most effective. Its agents move through Tehran, Istanbul, and Beirut with a ghostlike presence. Their weapons aren’t just guns or gadgets — but knowledge, timing, and patience.They wait, they listen, and when the moment is right — they strike. Mossad has proven again and again that no leader is too far, no secret too deep, and no bunker too strong. What makes these operations exceptional is the clarity of purpose. Israel doesn’t carpet-bomb cities. It doesn’t threaten entire



populations. It identifies the threat, maps the target, confirms it a hundred times over, and then acts.That is why its attacks leave the enemy stunned, their infrastructure in ruins, and their narrative shattered. The Pager strike in Gaza was a classic case. No collateral damage. Just the precise elimination of high-ranking terrorists responsible for the October 7 massacre.Each name had a file. Each file had a face. And each face had a timeline. That’s how Israel operates — with surgical certainty. These aren’t mere airstrikes. They are operations rooted in deep intelligence. Inside Iran, Israeli assets have reached the unthinkable — military high commands, nuclear research labs, and political circles.These aren’t James Bond fantasies. They’re real. When Israel hits a nuclear site in Natanz or assassinates a nuclear scientist in the streets of Tehran, it means Mossad was already inside the room before the first shot was fired.One must pause and admire the technological backbone of these missions. Israel, though small, is a global giant in R&D. It spends more per capita on defence innovation than almost any other country. Tel Aviv and Haifa are not just cities — they are incubators of military tech that shape tomorrow’s wars today. AI-guided missiles, cyber-espionage systems, autonomous drones, and real-time target validation tools — these are not concepts; they’re deployed every day. In 2020, when Iran’s top nuclear scientist Mohsen Fakhrizadeh was assassinated, it wasn’t a man with a gun who pulled the trigger.It was a remote-controlled machine gun guided by satellite, powered by artificial intelligence, and placed by Mossad. No agents were even present. The target was eliminated with zero noise. That’s 21st-century warfare — and Israel is writing the manual.More importantly, Israel’s strategy sends a message far louder than explosions. It says: “We see you. We know you. We will come for you—no matter where you are.” That psychological edge is priceless. It forces adversaries into defensive positions, makes them second-guess every move, and often, silences them without a fight. And then there’s the Iranian dilemma. For all its fiery rhetoric and televised parades of missiles, when Israel strikes Tehran, the only response is silence. Because Iran knows — the moment it retaliates recklessly, the next wave won’t just be surgical. It might be sweeping.What’s worse, if Iran does nothing, it reveals to the world that its much-hyped defence systems are just paper tigers. One is reminded of the first days of the US war on Iraq. Over 200 jets flew silently into Baghdad and dismantled Saddam Hussein’s elite command within hours. Today, Israel seems to be doing the same — on a smaller but sharper scale.The question now echoes across the Middle East: Does Iran even have a defence system that works? Israel’s brilliance lies in its readiness. Its doctrine isn’t reactive — it’s preemptive.Never again is not just a phrase from history. It’s national policy. The Jewish state, forged in the memory of genocide, has vowed never to be caught off-guard again. And it lives that vow with every satellite pass, every cyber scan, every Mossad mission. Critics call it brutal. Others call it genius. But none deny that it works. When enemies fall mysteriously, when nuclear dreams are shattered before they’re born, and when even the world’s most guarded leaders live in fear, the fingerprint is often Israeli.This is not just about warfare. It’s about a philosophy: act smart, act first, and act only when sure.In an age of drone wars and digital surveillance, Israel has mastered the art of the silent strike. And while the world debates morality and legality, Israel simply protects itself — with chilling effectiveness; no one sees them coming.No one hears them leaving. But everyone feels the impact.That’s not just intelligence. That’s legacy. That’s Mossad. That’s Israel. In the end, one truth remains — the sharpest swords are not the loudest, but the most precise. And today, Israel wields that sword with unmatched mastery.

# From Being Challenged to Becoming a Challenge in Sports

In India, the journey of a para-athlete begins long before they set foot on a track, court, or field — and it's a journey often paved with obstacles that have nothing to do with sport. Their first battle is not against an opponent, but against deep-seated societal prejudice, family skepticism and systemic neglect In India, the journey of a para-athlete begins long before they step onto a track, court, or field. Unfortunately, it often begins with hurdles that have nothing to do with sport itself. For many, whether they are living with a physical disability, visual impairment, or intellectual challenge, the first battle is against deeply rooted prejudice. Families may brand them a curse, society dismisses them as a burden, and Government systems often treat them as liabilities rather than potential champions.In such an environment, sporting success is rarely determined by raw talent alone. The first — and often most exhausting — contest is to defy the assumption: "How can you even think of playing this game, let alone winning?"

Breaking Stereotypes

When our organisation, Campaign for Differently Abled, organised a privately funded para-athletics meet at the Jawaharlal Nehru Stadium in New Delhi, it became an eye-opener for everyone who attended.In India, para-sports receive minimal promotion, and even when people hear of such events, attendance is sparse. The prevailing belief is that it will not be "real" competition or will be dull to watch. Many assume that seeing athletes run in unconventional gaits, play basketball or tennis in wheelchairs, attempt archery without arms, or play blind cricket with a ringing ball would lack the excitement of watching the French Open or a T20 cricket match. Yet the reality is far more inspiring. Over 200 visually impaired athletes from across the country participated in our one-day meet, competing in events such as the 100m, 400m, 1500m, long jump, and shot put. The raw energy, focus, and determination on display stunned the small audience. It proved two things: first, that India has immense untapped talent in para-sports; and second, that opportunity — not ability — is the real shortage.The lesson was clear: Such events must become more frequent and attract bigger audiences. Each spectator leaves not only entertained but also transformed, carrying stories of grit and excellence into their own circles. Changing mindsets begins here.

The Road Ahead

With India set to host the World Para-Athletic Meet in Delhi in September 2025 and the Asian Para Games in Japan in 2026, the time to act is now. These events present a chance to do more than just increase our medal count — they can serve as a platform to draw people with disabilities out of isolation and into the sporting arena. When a differently abled athlete takes up a sport, they often change more than their own life. They alter their family's perceptions, inspire their communities, and create a ripple effect that reaches others living in more challenging circumstances across the country.

Strategise and Invest

This begins with identifying:

Sports with the maximum medal opportunities

Sports with low global participation

Disability categories with the highest medal potential

For instance, India has only recently begun training athletes in Boccia (a sport for players with severe limb impairments) and Goalball (for visually impaired athletes). Boccia has been part of the Paralympics since 1984, and Goalball since 1976, yet we have neither the infrastructure nor specialised coaches for them. At the 2024 Paralympics, Boccia offered 11 medal events, with Hong Kong winning three gold and two silver medals. In Goalball, Japan and Turkey clinched gold in the men's and women's events respectively. Why can't India field a world-class team in these disciplines?In Paris 2024, there were 559 medal events across 22 sports, offering 1,734 medals in total. India sent just 84 athletes, competing in only about 15 per cent of these events — yet our medal conversion rate was an impressive 34.5 per cent. This means that if we simply doubled our participation, our medal tally could multiply significantly. The top three Paralympic medal — rich sports are Athletics (522 medals), Swimming (423), and Cycling (153). While India has improved in athletics, our participation in swimming and cycling remains negligible — and so do our medals in these sports.A targeted plan should aim to double our Paralympic medal tally to at least 58 at the next Games. At the Asian Para Games, we improved from 72 medals in Jakarta 2018 to 111 in Hangzhou 2023. Following this trajectory, we should realistically aim for 150 medals. A disability-wise strategy is equally important: identify which categories — physical, intellectual, or visual impairments — have the most medal events, and invest accordingly. Also, identify where performance has been weakest and channel resources there.Private and Government funding must be increased, but efficiency and transparency are essential. While overall sports funding has grown, para-sports still lag far behind, especially in attracting private sponsorships.


Build and Train

India must establish a world-class, disability — focused sports training ecosystem, similar to the China Disability Sports Training Centre. This should be more than just a stadium — it should be a fully accessible living and training environment designed to meet the daily needs of athletes with disabilities. A happy and supported athlete has a far better chance of success. This ecosystem should offer:

"Specialised courts and equipment for Boccia, Goalball, wheelchair basketball, and para-swimming


# How AI is Shaping India's Electoral Future

As Bihar gears up for the Assembly polls, the technology promises both opportunity and peril: it can streamline voter engagement and analyse public sentiment, yet it also fuels the spread of deepfakes, misinformation, and manipulationLast year was a high-profile election year with 60 countries going to the polls. This included India. Artificial Intelligence played a prominent role in predicting voter turnout, identifying potential swing voters, voter preferences, and optimising campaign schedules for maximum impact. It was hailed as the AI election year. As Security Guru Schneier rightly pointed out, democracy is not just about the outcome, but the human process behind it. Supporters claim AI is here to enhance that process, not replace it.AI will come into play again in India at the end of the year during the Bihar Assembly polls. Uttar Pradesh and Bihar are two critical states, and political parties are closely watching the scene to see who gets the jackpot. Political parties, both national and regional, are preparing for the upcoming election. The ruling coalition, Janata Dal (United) [JD(U)], seeks to maintain its position, while the Mahagathbandhan, under the leadership of Tejashwi Yadav, is striving to gain control of the government.Artificial Intelligence is gradually influencing the electoral landscape in India and around the world, amid debates about whether it is a curse or a boon.Voters are being targeted using AI in various regions. Notably, many unsuspecting voters are



willing to believe the information or misinformation they encounter. The electoral activity worldwide has reached new heights, coinciding with rapid advancements in AI. This has sparked serious discussions about how AI might change political campaigns, voter engagement, and electoral management.Political parties are using technology in new ways. For example, AI was used to analyse voter sentiment, predict voter turnout, and even create personalised campaign messages. India's 2024 polls were hailed as AI elections. Prime Minister Narendra Modi uses the AI platform NaMo to talk to voters and answer their questions in real time. He also uses holograms to speak at several rallies in different places at the same time.This technology enables Modi to reach more voters without attending in person. The upcoming Bihar elections will utilise AI, which offers new ways to improve political campaigns, such as targeted advertising, analysing voter opinions, and predicting voter turnout.These tools can make campaigns more efficient and effective. However, they also bring challenges. AI helps voters find helpful information about candidates, but it also spreads false information. Many voters struggle to verify the authenticity of the messages and calls they receive. In the 2024 elections in India, political parties used AI to create fake audio and video endorsements, satirical content, and false propaganda that looked like it came from essential figures.AI can significantly improve voter engagement, even though it has some challenges. During this time, only about 2 per cent of the content created came from AI. This small amount focused mainly on outreach and getting voters involved.This shows a positive side of AI in elections and suggests it can help connect voters to the political process. AI chatbots are an excellent way for candidates to connect with voters personally, in addition to using social media and messaging platforms. Candidates can answer voters' questions and address their concerns directly.They can also note these issues to improve their campaigns. Political parties can send personalised messages based on voters' backgrounds, voting history, and other relevant factors. The 2024 polls served as a testing ground for the future. The results were not as shocking as many predicted, but they showed significant risks as the information continues to be distorted. The 2024 Global Risks Report highlights potential hazards such as AI-generated misinformation, voter manipulation, and the erosion of trust in the poll process.AI is used by the Election Commission to enhance poll management, streamline the election process, and improve poll management. However, with all the pros and cons, there is a need for proper regulation of AI in polls and other areas.As of now, it is not much. Not only India but also other countries held a conference in the UK some time ago; India also attended the conference. Recently, presenting a case for proper regulations in AI, the Ministry of Electronics and Information Technology reported to the Delhi High Court about the dangers of AI use and called for transparent rules and disclosure of AI content. AI can be helpful during elections in several ways. For example, FiscalNote is a tool that aids in policy-making. It can also gather information from voters about the policies they prefer.Similarly, iSideWith allows candidates to learn about themselves and see if they match voters' views.Voters can take quizzes to find out which candidates align with their beliefs. But the plus points are also helpful in election management. It is much cheaper to manage polls. It can gather information from voters about the policies they prefer. AI can help in policy-making. Some believe AI will eventually take over the world. As it stands, with companies like Google and Facebook, we have lost our privacy, and it is unimaginable what might happen if AI controls everything.







# నా ఫొటోలను మార్ఫింగ్ చేయవద్దు: భారత మహిళా క్రికెటర్



దయచేసి తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని ఎక్స్ ఏఐ ప్లాట్‌ఫామ్ గ్రోక్‌ను భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ కోరింది. ఇటీవల ఎక్స్‌వేదికగా ఫొటోలను ఎడిట్ చేయడం, మార్ఫ్ చేయడం ట్రెండింగ్‌గా మారిన సంగతి తెలిసిందే. కొన్ని ఫొటోల నుంచి వ్యక్తులను తీసేయడం, డ్రెస్ కలర్స్‌ను మార్చడం వంటి పనులను నెటిజన్లు గ్రోక్ సాయంతో చేశారు. గత కొన్నిరోజులుగా ఎక్స్‌లో ఇది బాగా ట్రెండ్ అవుతుంది. ఈ క్రమంలోనే తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని, ఇతర యూజర్లు అడిగినా నిరాకరించాలని గ్రోక్‌ను ఎక్స్ వేదికగా ప్రతీకా రావల్ విజ్ఞప్తి చేసింది. ఆమె అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన గ్రోక్.. వ్యక్తిగత గోప్యతను కాపాడుతామని మాట ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి.'హే ఏఐతీనీని, గతంలో నేను పోస్ట్ చేసినవి, భవిష్యత్తులో నేను పోస్ట్ చేయబోయే నా ఫోటోలను తీసుకోవడానికి.. మార్ఫింగ్, ఎడిట్ చేయడానికి నేను మీకు అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా నా ఫోటోలను ఏదైనా విధంగా ఎడిట్ చేయమని కోరితే, దయచేసి ఆ అభ్యర్థనను తిరస్కరించండి. ధన్యవాదాలు.'అని ప్రతీకా రావల్ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు గ్రోక్ స్పందించింది. 'అర్థమైంది ప్రతీకా. నేను మీ వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తాను. అనుమతి లేకుండా మీ ఫోటోలను ఉపయోగించడం, మార్ఫ్, ఎడిట్ చేయడం చేయను. అటువంటి అభ్యర్థనలు ఏవైనా వస్తే వాటిని తిరస్కరిస్తాను. నాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు.'అని బదులిచ్చింది. అయితే ఈ ఎక్స్ ఖాతా నిజంగానే ప్రతికాకు సంబంధించినదా? కాదా? అనేదానిపై స్పష్టమైన సమాచారం లేదు. బ్లూ టిక్, ప్రతికా రావల్ ఫొటోలు ఉన్నప్పటికీ.. ఈ మధ్య ఫేక్ అకౌంట్స్‌కు కూడా డబ్బులు తీసుకొని ఎక్స్ బ్లూ టిక్స్ ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ప్రతీకా ట్వీట్.. ఏఐ సాధానాలతో చేస్తున్న ఫొటో మార్ఫింగ్‌లపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. భారత మహిళల వన్డే ప్రపంచకప్ విజయంలో ప్రతీకా రావల్ కీలక పాత్ర పోషించింది. గాయంతో సెమీఫైనల్‌తో పాటు ఫైనల్‌కు దూరమైన ఆమె.. 6 ఇన్నింగ్స్‌ల్లో 51.33 సగటుతో 308 పరుగులు చేసింది. న్యూజిలాండ్‌పై శతకం సాధించడంతో పాటు ఆస్ట్రేలియా 75 పరుగులతో సత్తా చా టింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆమె చీల మండ, మొకాలి గాయాలకు గురైంది. ప్రస్తుతం ఆ గాయాల నుంచి కోలుకుంటుంది. భారత్ తరఫున 23 వన్డేలు ఆడిన ప్రతికా 50.45 సగటుతో 1,110 పరుగులు చేసింది.

# బ్యాడ్ న్యూస్.. ఆ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరం!


విరాట్ కోహ్లీ అభిమానులకు బ్యాడ్ న్యూస్. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా మంగళవారం రైల్వేస్‌తో ఢిల్లీ ఆడనున్న మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరమైనట్లు తెలుస్తోంది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడాల్సింది. ఈ వార్తలను ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ కూడా ధ్రువీకరించింది. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ.. విజయ్ హజారే ట్రోఫీ ఐదో రౌండ్ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ అందుబాటులో లేడని ఓ వార్త సంస్థ పేర్కొంది. ఈ టోర్నీలో ఢిల్లీ తరఫున రెండు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన కోహ్లీ.. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఆంధ్రపై(131) సెంచరీతో చెలరేగిన కోహ్లీ.. గుజరాత్‌పై హాఫ్ సెంచరీ(77) రాణించాడు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేని సమయంలో భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ నయా రూల్‌తో 15 ఏళ్ల తర్వాత కోహ్లీ ఈ టోర్నీ ఆడాడు. టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన కోహ్లీ.. మూడో వన్డేలో అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు, హాఫ్ సెంచరీ(135, 102, 65 నాటౌట్) సత్తా చాటాడు. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీ.. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభమయ్యే మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్‌కు సన్నాహకంగానే అతను విజయ్ హజారే ట్రోఫీ ఐదో రౌండ్ మ్యాచ్ ఆడాలనుకున్నాడు. కానీ చివరి నిమిషంలో కోహ్లీ ఈ మ్యాచ్‌కు దూరమవడంతో అతని అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. విజయ్ హజారే ట్రోఫీ ఎలైట్ గ్రూప్-డీలో ఉన్న ఢిల్లీ 5 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో అగ్రస్థానంలో నిలిచింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి గెలిచినా ఆ జట్టు క్వార్టర్స్‌కు చేరుతుంది.

# చిరూ మూవీలో ఆయన లేనట్టేనా?



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం సాలిడ్ లైనప్ తో చాలా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆల్రెడీ బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సోషియో ఫాంటసీ సినిమాను పూర్తి చేసిన చిరూ, ప్రస్తుతం టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమాను చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ కు రెడీ అయింది.సంక్రాంతి కానుకగా జనవరి 12న మన శంకరవరప్రసాద్ గారు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన టైటిల్ గ్లింప్స్, పోస్టర్లు, సాంగ్స్, ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అనిల్ ఈ సినిమాలో వింటేజ్ చిరూని ప్రెజెంట్ చేశారని ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అనిల్ మూవీని ఇప్పటికే పూర్తి చేసిన చిరూ, తన నెక్ట్స్ మూవీని బాబీ దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే.ఆల్రెడీ గతంలో చిరూ, బాబీ కలయికలో వాల్తేరు వీరయ్య సినిమా వచ్చి ఆ సినిమా బ్లాక్ బస్టర్ అవగా, ఇప్పుడు మరోసారి వీరిద్దరి కాంబినేషన్ లో మూవీ రానుండటంతో అందరికీ ఈ ప్రాజెక్టు పై మంచి అంచనాలున్నాయి. అయితే ఈ మూవీ గురించి కొన్నాళ్లుగా ఓ వార్త వినిపిస్తోంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ ను తీసుకుంటున్నారని వార్తలొచ్చాయి.మెగాస్టార్, మోహన్ లాల్ మధ్య మంచి ఫ్రెండ్‌షిప్ కూడా ఉండటంతో ఈ కలయిక సాధ్యమవుతుందని అందరూ నిజమనుకున్నారు. కానీ తాజా సమాచారం ప్రకారం చిరూ- బాబీ మూవీలో మోహన్ లాల్ నటించే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రస్తుతమున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్మాతలందరూ సినిమా బడ్జెట్ ను వీలైనంత తగ్గిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కథలో కూడా కొన్నిసార్లు మార్పులు చేయాల్సి వస్తుంది.ఇప్పుడు ఈ సినిమా విషయంలో కూడా అదే జరుగుతుందని, కథను కాస్త మార్చి దానికి అనుగుణంగా కీలక పాత్రలను పునఃరూపకల్పన చేస్తున్నట్టు చెప్తున్నారు. పైగా మోహన్ లాల్ ఏదైనా ఒక సపోర్టింగ్ రోల్ చేయాలంటే రూ.30 కోట్లకు పైగా ఛార్జ్ చేస్తారు. తగ్గించిన బడ్జెట్ దృష్ట్యా ఏదైనా గెస్ట్ రోల్ అయితే తప్ప, మేకర్స్ ను మోహన్ లాల్ ను ఈ సినిమాలో తీసుకోవడం కష్టమే.వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని దర్శకనిర్మాతలు ఆ పాత్ర కోసం ఓ ప్రముఖ తెలుగు నటుడిని తీసుకోవాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా చిరంజీవి పై ఉన్న గౌరవంతో ఆ పాత్ర చేసే వారైతే బడ్జెట్ పరంగా తమకు కూడా కలిసొస్తుందని మేకర్స్ ఆలోచిస్తున్నారట. గతంలో వాల్తేరు వీరయ్యలో రవితేజ ఓ కీలక పాత్ర చేయగా, ఆ టైమ్ లో ఓటీటీ మార్కెట్ స్ట్రాంగ్ గా ఉండటంతో రవితేజకు మంచి రెమ్యూనరేషనే ఇచ్చారు. కానీ ఇప్పుడు పరిస్థితులు అలా లేకపోవడంతో ఆ కీలక పాత్ర విషయంలో మేకర్స్ జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తోంది.

# 'టాక్సిక్' మెల్లిసా.. వైల్డ్ వరల్డ్‌లో లవ్లీ బ్యూటీ




రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమాపై అంచనాలు పెంచాలని మేకర్స్ అలెర్ట్ అయినట్లు తెలుస్తోంది. కేజీఎఫ్ తర్వాత యష్ నుండి వస్తున్న ఈ ప్రాజెక్ట్ కోసం పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగానే ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్, ఇతర పాత్రల పరిచయాలు సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు ఆ హైప్ ని నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్తూ మేకర్స్ మరో ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు.ఈ సినిమాలో టాలెంటెడ్ బ్యూటీ రుక్మిణి వసంత్ ఒక కీలక పాత్రలో నటిస్తోంది. లేటెస్ట్ గా ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇందులో రుక్మిణి 'మెల్లిసా' అనే పాత్రలో కనిపించనుంది. గతంలో సాఫ్ట్ రోల్స్ లో ఆడియన్స్ ని మెప్పించిన రుక్మిణి, ఇందులో పూర్తిగా డిఫరెంట్ స్టైలిష్ అవతార్ లో దర్శనమిస్తోంది.రిలీజ్ చేసిన పోస్టర్ లో రుక్మిణి లుక్ చాలా గ్రాండ్ గా ఉంది. బ్లూ కలర్ మోడ్రన్ డ్రెస్ లో, ఒక పబ్ లేదా పార్టీ వాతావరణంలో ఆమె నడుచుకుంటూ వస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. చుట్టూ జనం ఉన్నా, ఆమె మాత్రం ఎవరినీ పట్టించుకోకుండా ఎంతో కాన్ఫిడెంట్ గా, సీరియస్ లుక్ తో కనిపిస్తోంది. ఆమె చూపుల్లో ఏదో తెలియని తెగువ, గాంభీర్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి."ఆమె గుంపులో కలిసిపోయే రకం కాదు.. ప్రత్యేకంగా నిలబడే రకం" అంటూ ఇచ్చిన క్యాప్షన్ ఈ పాత్ర స్వభావాన్ని చెప్పకనే చెబుతోంది. మెల్లిసా పాత్ర కేవలం అందానికి మాత్రమే పరిమితం కాదని, కథలో బలమైన ప్రభావం చూపే అవకాశం ఉందని అర్థమవుతోంది. గ్లామర్ తో పాటు నటనకు ఆస్కారం ఉన్న పవర్ ఫుల్ పాత్రని ఈ లుక్ చూస్తుంటే తెలుస్తోంది.డైరెక్టర్ గీతు మోహన్ దాస్ ఈ సినిమాను ఒక అద్భుత కథ అని చెబుతూ వస్తున్నారు. దానికి తగ్గట్టే పాత్రల ఎంపిక, వాళ్ళ గెటప్స్ చాలా కొత్తగా డిజైన్ చేశారు. ఇప్పటికే రివీల్ అయిన పాత్రలతో పాటు ఇప్పుడు రుక్మిణి వసంత్ ఎంట్రీతో క్యాస్టింగ్ చాలా బలంగా మారింది. యష్ లాంటి మాస్ హీరో పక్కన ఇలాంటి స్ట్రాంగ్ లేడీ క్యారెక్టర్స్ ఉండటం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయనున్నారు. ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఇలాంటి క్రేజీ అప్డేట్స్ ఇస్తూ సినిమాను నిరంతరం వార్తల్లో నిలుపుతున్నారు. రుక్మిణి వసంత్ పోషించే మెల్లిసా పాత్ర యష్ తో ఎలా ట్రావెల్ అవుతుందో, ఈ క్రైమ్ డ్రామాలో ఎలాంటి మలుపులు తిప్పుతుందో చూడాలి.

# ప్రభాస 'రాజా సాబ్'.. డ్యాన్స్ తోనే హైప్ పెంచేశాడుగా!



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్.. మరికొన్ని రోజుల్లో ది రాజా సాబ్ మూవీతో థియేటర్స్ లోకి రానున్నారు. డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తున్న ఆ సినిమా కామెడీ హారర్ ఫాంటసీ ఎంటర్టైనర్ గా జనవరి 9వ తేదీన విడుదల కానుంది. దీంతో మేకర్స్ ఇప్పుడు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. సినిమాను గ్రాండ్ గా వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయనున్నారు.అయితే ఇప్పటికే రాజా సాబ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. అంచనాలను ఫుల్ గా పెంచేసింది. అదే సమయంలో నాచే నాచే పాట కూడా సినిమాపై హైప్ క్రియేట్ చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది. ముందు ప్రోమో రాగా.. రీసెంట్ గా మేకర్స్ ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేశారు.ముందు నాచే నాచే ప్రోమో వచ్చినప్పుడే ఓ రేంజ్ లో రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా నార్త్ మూవీ లవర్స్ ను విపరీతంగా అలరించింది. ఎనర్జిటిక్ బీట్ తో కంపోజ్ చేసిన ఆ పాట.. ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఆడియన్స్ కు వెంటనే కనెక్ట్ అయిపోయింది. సాంగ్ లోని హుక్ స్టెప్.. సినీ ప్రియులను ఫిదా చేసేసింది.నార్త్ మూవీ లవర్స్ ఫేవరెట్ సాంగ్స్ లో ఒకటిగా స్థానం సంపాదించుకుంది. అన్నింటి కన్నా సాంగ్ లో ప్రభాస్ తో పాటు ముగ్గురు హీరోయిన్లు మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ డ్యాన్స్ చేయడం స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఇది చాలా అరుదైన విజువల్ కావడంతో.. సాంగ్ గ్రాండ్ ఫీలింగ్ ను ఇస్తోంది.అదే సమయంలో విజువల్స్, భారీ సెట్స్, స్టైలిష్ కాస్ట్యూమ్స్ అన్నీ కలిసి పాటకు హై వాల్యూ తీసుకొచ్చాయి. ప్రభాస్ స్టెప్పులు చూస్తే ఆయనలోని మాస్ ఎనర్జీ మరోసారి బయట పడినట్టు కనిపించింది. అభిమానులు చాలా కాలంగా ఆయనను ఫుల్ ఫ్లెడ్జ్ డ్యాన్స్ మోడ్ లో చూడాలని ఎదురుచూస్తుండగా, ఆ కోరిక పాటతో నెరవేరింది.ఇటీవల సినిమాల్లో స్వాగ్ తో నడిచిన ప్రభాస్, ఈసారి పూర్తిగా హై ఎనర్జీ డ్యాన్స్‌తో సందడి చేశారు. కొరియోగ్రఫీ కూడా ఆయన స్టైల్ కు తగ్గట్టుగా డిజైన్ చేయడంతో, ప్రతి స్టెప్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో పాటకు వస్తున్న స్పందన చూస్తుంటే.. యూత్ కు తెగ మెప్పించిందని చెప్పడంలో నో డౌట్.ఏదేమైనా ఇప్పటికే నార్త్ లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ప్రభాస్.. ఇప్పుడు రాజా సాబ్ విషయంలో సాంగ్ తోనే హైప్ ఎక్కించేశారు. ఎలాంటి ప్రమోషనల్ ఈవెంట్ లో పాల్గొననప్పటికీ.. నాచే నాచే పాటతో అందరి దృష్టిని ఆకర్షించారు. మరి నార్త్ లో రాజా సాబ్ తో డార్లింగ్ ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM